## మెదక్ నుంచి సైకిల్‌పై సతీమణితో ఆకస్మిక తనిఖీలు



అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్,,,,,,,

రామాయంపేట,, మండలంలో విరివిగా కలెక్టర్ తనిఖీలు,,,,,

విద్య వైద్యాలపై పరిశుభ్రతపై అధికారులకు సూచనలు,,,,

కలెక్టర్ ప్రతిష్ట చర్యలతో నిద్ర మత్తు వదులుతున్న అధికారులు

కలెక్టర్ కార్య నిర్వహణ పైప్రజల హర్షం,,,,,





సోమవారం 4 ఆగస్టు 2025 పేజీలు : 10


# మూతపడిన పాఠశాలలు తెరచుకునేనా?



**సంగారెడ్డి**

విద్యార్థులు లేకపోవడంతో చాలా చోట్ల పాఠశాలలు మూతపడ్డాయి. కొన్ని చోట్ల ఏళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఇలాంటి పాఠశాలల సమీపంలోని విద్యార్థుల వివరాలు సేకరించి.. వాటిని తెరిపించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో విద్యార్థులు లేకపోవడంతో 68 పాఠశాలలు మూతపడ్డాయి. వీటిలో ఎక్కువగా ప్రాథమిక పాఠశాలలే ఉన్నాయి. కొన్ని చోట్ల విద్యార్థులు తక్కువగా ఉండటంతో పక్క పాఠశాలల్లో విలీనం చేశారు. బడులు మూసేయడంతో ఉపాధ్యాయ పోస్టులు కూడా రద్దయ్యాయి. మూతబడిన పాఠశాలలు నారాయణఖేడ్, అందోలు నియోజకవర్గాల్లోనే ఎక్కువగా ఉన్నాయి. ఏళ్లుగా పాఠశాలల గదులు వినియోగించక పోవడంతో శిథిలావస్థకు చేరాయి. మొదట ఈ గదులను శుభ్రం చేయించాలని అధికారులు ఆదేశించారు. తర్వాత సమీపంలోని విద్యార్థులను గుర్తించి వీటిలో చేర్పించాలి. పక్క పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై ఇక్కడికి నియమిస్తారు. అన్ని పాఠశాలలు తెరిపించేలా ఎంఈవోలు చొరవ తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. విద్యార్థులు చేరితే పుస్తకాలు, రాత పుస్తకాలు, సమ దుస్తులతో పాటు.. మధ్యాహ్న భోజనాన్ని కూడా అమలు చేస్తారు. మూతపడిన పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి.. త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.



## మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదగా రేషన్ కార్డ్ పంపిణీ

కాంగ్రెస్ అధికారంలో వచ్చేనాటికి రాష్ట్రం రూ 8 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివార సిద్దిపేట జిల్లా, గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వర్గల్, గజ్వేల్, ములుగు, జగదేవపూర్, మర్కుక్ మండలాల పరిధిలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన సందరరేగా ఆయన మాట్లాడారు.

## కాలుష్యం వ్యర్థాలతో బాధపడుతున్న ప్రజలు

పిసిబి అధికారుల నిర్లక్ష్యం

ఫోన్ చేసిన లిఫ్ట్ చేయని పిసిబి అధికారుల వైనం

ఒక్కో పరిశ్రమ నుంచి నెలకు వేల రూపాయల మామూలు తీసుకుంటున్న. వీరిపై ఐటి అధికారులు ఏసీబీ అధికారుల దాడులు ఉండావా?



## హైదరాబాద్ కలెక్టర్ హరిచందనపై సీఎస్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్ :** కలెక్టర్ హరిచందన, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ రేషన్ కార్డుల విషయంలో తప్పుడు ప్రకటనలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించారని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణకు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ గౌడ్ ఫిర్యాదు చేశారు. ఇటీవల హైదరాబాద్ బంజారాహిల్స్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో హరిచందన, డీఎస్ చౌహాన్ పాల్గొన్నారని.. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేశారని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. 'గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవు. చాలామంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు' అని డీఎస్ చౌహాన్ అన్నారని తెలిపారు. అలాగే 'గత 12 ఏళ్ల కింద నేను సబ్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు రేషన్ కార్డులు ఇచ్చాం. మళ్లీ ఇప్పుడే ఇస్తున్నాం' అని హరిచందన వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. ఇవన్నీ తప్పుడు ఆరోపణలేనని.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిబంధనల ప్రకారం 6.47 లక్షల రేషన్ కార్డులను ఇచ్చిందని ఆ లేఖలో వివరించారు. అధికారులు ప్రజాప్రతినిధుల మెప్పు కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న సదరు అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. అధికారుల పనితీరును డీఓపీటీకి నివేదించాలని కోరారు. సదరు అధికారులు బహిరంగ క్షమాపణతో పాటు వాస్తవాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ లో బోనాల పండుగను పురస్కరించుకుని పోచమ్మ తల్లి,మహంకాళి తల్లి,నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో విలేజ్ కమిటీ వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.కార్పొరేటర్ మాట్లాడుతూ..అమ్మవారి కృప ఎల్లప్పుడూ శేరిలింగంపల్లి ప్రజలపై ఉండాలని, ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.బోనాల వేడుకను, ఫలహారం బండి, తొట్టేల ఊరేగింపుల్లో అందరూ కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, ఎస్ఎల్ విడి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కమిటీ జెనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, అధ్యక్షులు మేకల కృష్ణ, సోమయ్య యాదవ్, నీలి జ్ఞానేశ్వర్,ప్రణయ్ ముదిరాజ్, బుయ్య మల్లేష్ గౌడ్,సుభాష్ రాథోడ్,సూర్య రాథోడ్, పిల్లి అనిల్, రవి, శశి కిరణ్, బ్యాండ్ రాజు,బ్యాండ్ రమేష్,నవీన్ గౌడ్, నరేష్, గోపాల్ యాదవ్,నయీమ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి.. ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**వాంకిడి :** అర్హులందరూ కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవలో దరఖాస్తులు చేసుకోవాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో పలువురి లబ్ధిదారులకి కొత్త రేషన్ కార్డుల పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, తహసీల్దార్ కవిత, డీటీ రాంలాల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఆర్ఐలు, సింగిల్ విండో చైర్మన్ జాబో రే పెంటు, సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

**రెబ్బెనలో..**

రెబ్బెన, ఆగస్టు 2 : రెబ్బెన మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం లబ్ధిదారులకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యప్రకాశ్, ఎంపీడీవో శంకరమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేశ్ ఉన్నారు.

## ప్రజా క్షేత్రంలోనే కాంగ్రెస్‌కు గుణపాఠం

**సిరిసిల్ల :** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్.. వాటిని అమలు చేయడంలో విఫలమయిందని కేటీఆర్ సేనా మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ విమర్శించారు. అబద్ధపు హామీలతో ప్రజలను పూర్తిగా మోసం చేసిందని, ప్రజాక్షేత్రంలోనే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతానన్నారు. తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షునిగా వోడ్నాల మహేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ యువతను చైతన్య పరిచి, గ్రామ గ్రామాన కేటీఆర్ సేనను బలోపేతం చేస్తామన్నారు. సిరిసిల్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేసిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరిస్తామని చెప్పారు. ఏ ఎన్నిక వచ్చినా కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోమల కొమురయ్య, కొత్త సంతోష్ గౌడ్, గోగు మల్లేశం,బొమ్మ దేవయ్య, నందగిరి నాగరాజు, నందగిరి సురేందర్, దోమల హరీష్, దోమల వంశీ, వోడ్నాల శ్రీకాంత్, తొట్ల శివాజీ, పోచంపల్లి కిషన్, పోచంపల్లి నితిన్, పరుస ప్రశాంత్, పరుస నవీన్, గుగ్గిళ్ళ ప్రశాంత్, అల్వాల చింటూ, కొత్త అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వరుసభేటీలు పక్కా వ్యూహంతో దళపతి

హైదరాబాద్

తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ స్టైల్ చాలా భిన్నమైంది. చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటూ ఒక్కసారి జనంలోకి వచ్చి సంచలనంగా మారుతారు. ఇప్పుడు అదే జరుగుతోందా అనే చర్చ బీఆర్ఎస్‌లో నలుగుతోంది. వివిధ కారణాలతో చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటున్నారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావం సందర్భంగా వరంగల్‌లో పెట్టిన సమావేశం తర్వాత మరోసారి జనంలోకి వచ్చింది లేదు. కానీ తరచూ పార్టీ నేతలతో మాత్రం సమావేశం అవుతున్నారు. కానీ గత వారం పది రోజుల నుంచి ఏకధాటిగా మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో ఏదో పెద్దగానే ప్లాన్ చేస్తున్నారని పార్టీనేతలు చెబుతున్నారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లోనే కేటీఆర్ , హరీష్‌రావు, జగదీష్ రెడ్డితో కేసీఆర్ సుదర్ఘంగా సమావేశమయ్యారు. దాదాపు పది గంటల పాటు సమావేశం సాగింది. ఇవాళ కూడా కంటిన్యూగా సమావేశం జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసలు కేసీఆర్ సమావేశాలు వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏంటీ? ఒకసారి చూద్దాం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. దీనిపై ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలి. వారిపై ఎలా అనర్హత వేటు వేయించాలనే విషయాలపై కూడా మంతనాలు సాగిస్తున్నారు. స్పీకర్ అనుకూలంగా నిర్ణయం తీసుకునేల ఎలా ఒత్తిడి తీసుకురావాలనే చర్చకూడా పార్టీలో జరుగుతోంది. వరంగల్ సమావేశం తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీలో కూడా చాలా అప్‌డేట్స్ మనం చూశాం. కానీ ఏ విషయంపై కూడా కేసీఆర్ అటు ఇంటర్నెల్‌చర్చల్లో కానీ, వేరే ఎక్కడ కూడా స్పందించలేదు. ముఖ్యంగా కవిత విషయంలో సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు. ఒకటిరెండుసార్లు కేటీఆర్ స్పందించారే తప్పా అధినేత నుంచి వేరే ఏ వ్యక్తి కూడా స్పందించలేదు. ఇప్పటికి కూడా ఆ వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. కవిత ఎక్కడా బీఆర్ఎస్ ప్రమేయం లేకుండానే తన కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే కాకుండా తెలంగాణ రాజకీయాల్లో కూడా చాలా అప్‌డేట్స్‌చూశాం. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై పెను దుమారమే రేగుతోంది. దీనిపై విచారణ చేసిన కమిటీ తన నివేదికను సిద్ధం చేసింది. ఇందులో ఏం ఉందనే ఆసక్తి యావత్ తెలుగు రాష్ట్రాల్లో ఉంది. ఇది కూడా పార్టీని టెన్షన్ పెడుతోంది. ఈ విచారణకు కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్ హాజరై తమ వాదనలను వినిపించారు. ఇప్పుడు ఫైనల్ రిపోర్టులో ఏం ఉంది.

## పద్మశ్రీ మందకృష్ణ? మాదిగని కలిసిన టీజేయు అధ్యక్షులు గుడాల చంద్ర శేఖర్



**గజ్వేల్ ఆగస్టు 03(ప్రజాజ్యోతి )సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో** ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందక ృష? మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు గుడాల చంద్రశేఖర్ గుప్తా. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నారని, వారి వల్ల ప్రజా సమస్యలు ద ృష్టికి వెళ్లి సమస్య పరిష్కరించే దిశగా క ృషి చేస్తున్నారని కొనియాడారు. గజ్వేల్ నియోజకవర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికైన సందరరేగా గుడాల చంద్రశేఖర్ గుప్తకు శుభాకాంక్షలు తెలియజేశారు.ద

## దేవాలయ నిర్మాణానికి భారీ విరాళం



**హుస్నాబాద్, ఆగస్ట్ 03 (ప్రజా జ్యోతి):** అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శ్రీరాముని దేవాలయంకు 51,116 రూపాయలను గ్రామానికి చెందిన జనగామ రాజేంద్రరావు అందించారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో దేవాలయ చైర్మన్, హుస్నాబాద్ మార్కెట్ డైరెక్టర్ పత్తిపాక త్రిమూర్తికి ఎస్ఆర్ కె డైరీ సీఈవో జనగామ రాజేంద్రరావు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్స్ వెలిశెట్టి రంగయ్య, ఇటికాల అనిల్, చల్లగొండ స్వామి రావు, గంగాధరి దుర్గయ్య, సామాజిక కార్యకర్త ముక్కెర సంపత్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ పరంధాములు, దాత కుటుంబ సభ్యులు జనగామ లక్ష్మణరావు, భాస్కర్ రావు, వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ గురుకులానికి వెళ్తున్న ఆటో బోల్తా



-డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

చెదిరిపోయిన వంట సామాగ్రి

**కోహెడ, ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో ఆదివారం ఉదయం ఓ ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. స్థానిక పెద్దమ్మ దేవాలయం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గురుకుల పాఠశాల హాస్టల్‌కు చికెన్, కూరగాయలు, పండ్లు, వంట సామాగ్రితో వెళ్తున్న ఆటో ఒక్కసారిగా అదుపు తప్పి పొలంలోకి బోల్తా పడింది.ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు, ప్రమాద సమయంలో ఆటోలో ఎవరు ఇతరులు లేరు. ఆటోలోని సరకులన్నీ చెల్లాచెదురయ్యాయి. వంట సామాగ్రి ఎక్కువ భాగం పాడైపోయినట్లు సమాచారం. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయం చేశారు.

# మెదక్ నుంచి సైకిల్‌పై సతీమణితో ఆకస్మిక తనిఖీలు





**ప్రజా జ్యోతి రామాయంపేట ఆగస్టు 3,,,,,** జిల్లా పాలనాధికారి బాధ్యతలను ఎంతో బాధ్యత క్రమశిక్షణ నిస్వార్థం ఎల్లవేళలా విధులను నిర్వర్తించు ప్రజలకు అందించడం అధికారి బాధ్యత అని తక్కిన అధికారులకు మార్గదర్శిగా ముందుకు వెళ్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజల హ ృదయాల్లోనే స్థానం పొందారని ప్రశంసిస్తున్నారు జిల్లా పాలన అధికారికి విస్త ృతమైన అధికారాలు సౌకర్యాలు అతడు తన కార్యాలయం నుండి విధులు నిర్వహించడానికి జిల్లా మొత్తంలో సహచర వర్గం ఉద్యోగులు సమాచార సంస్థలు ఉంటాయి ప్రత్యేక కానువాయి విభాగాల అదనపు కలెక్టర్ ఉన్న కలెక్టర్ అని హోదాను మరిచి కార్యాలయం నుండి పది అడుగులు వేయని అధికారులు ఉన్న ఈ ప్రయాణించడం ఇది రెండవసారి ప్రజల ఆరోగ్య విద్యా విషయాలపై ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించడం గమనార్హం సమస్యలపై వెంటనే స్పందించి విద్యార్థులకు పేద రోగులకు అప్పన్న హస్తం అందించడం కనిపిస్తున్నది రామాయంపేట పట్టణంలో గతంలో గురుకుల పాఠశాలలో జరిగిన ఆహార లోపాల వల్ల అస్వస్థత ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకొని చక్కదిద్దిన గణిత కలెక్టర్ ది ధర్మారం గొల్పర్తి గ్రామాల్లో వైరల్ ఫీవర్ తెలుసుకున్న వెంటనే సందర్శించి తక్షణ చర్యలకు ఆదేశించడం ఆయన సేవ నిరతికి అద్దం పడుతున్నది తనదైన శైలిలో సమస్యలు తీర్చడానికి వినూత్న పద్ధతిలో కలెక్టర్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం విద్యా వైద్య రంగాలలో అధికారులు తూతూ మంత్రంగా బాధ్యత రహితంగా వర్తించడం దశాబ్దాలుగా జరుగుతున్నది వారికి ఒకేసారి చెప్పడం గాని తనిఖీ చేయడం కానీ జరిగిన నిర్లక్ష్యం వహిస్తారు పేదలు వైద్యం కోసం వస్తుంటారు కాబట్టి అధికారుల నిద్రమత్తును తొలగించడానికి పాలనాధికారి ఎంతో ప్రయాస కోర్చి ఈ కాలంలో సైకిల్ ప్రయాణించడం మహదుతేంగా చెప్పవచ్చు రామాయంపేట కు సైకిల్ పై వచ్చిన కలెక్టర్ ఆకస్మికంగా వైద్యాధికారులకు ఇతర సిబ్బందికి సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తల కోసం సలహాలు సూచనలు ఇవ్వడం జిల్లా వైద్యాధికారిని కూడా అప్రమత్తం చేయడం ప్రశంసనీయం గతంలో వైద్యాధికాలను సిబ్బందిని కదిలించేవారు లేకనే వైరవ్యాధులు అనేక గ్రామాల్లో చోటు చేసుకుంటే అయితే శిబిరాలు పెట్టవలసి వచ్చేది కానీ కలెక్టర్ గారి సూచనలు ఆకస్మిక తనిఖీలతో అధికారులు ఇబ్బందులు పరుగులు తీసి పరిసరాల శుభ్రత వ్యక్తిగత శుభ్రత పై ప్రజలకు అప్రమత్తం చేయడం జరుగుతుంది ఇలాంటి పాలనాధికారి ప్రత్యేక సూచనల వల్లనే ఎక్కడ మలేరియా వ్యాధులు నమోదు కాలేదని విలేకరులకు తెలిపారు ప్రజలు ఆయన విధి నిర్వహణకు హ్యాట్సాఫ్ చెబుతున్నా

# ఈ రహదారిపై ఎలా వెళ్లేది..

## నరకయాతన అనుభవిస్తున్న ప్రయాణికులు.

**పట్టించుకోని నాయకులు, అధికారులు**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**



**అల్లాదుర్గం ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గం గ్రామానికి వెళ్లే గుంతల మయమైన రహదారి పై వెళ్లాలంటే ప్రయాణికులు, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. 161 జాతీయ రహదారికి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న అల్లాదుర్గం గ్రామానికి నిత్యం వందలాది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, పల్లె వెలుగు బస్సులు ప్రతినిత్యం వెళ్తుంటాయి. ప్రసిద్ధ ఎల్లమ్మ దేవాలయం, బేతాళ స్వామి దేవాలయం, వీరభద్ర ఆలయం, ఎంతో చరిత్ర కలిగిన అల్లాదుర్గం గ్రామానికి వందలాది మంది భక్తులు సుధీర ప్రాంతాల నుండి వస్తుంటారు. ఏళ్లుగా ఈ రహదారి పెద్ద పెద్ద గుంతలతో రోడ్డు అద్వాన స్థితిలో ఉన్న, పాలకులకు, అధికారులకు పట్టింపు లేదని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గం గ్రామానికి ఈ రహదారి వెంబడి పలు గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. గుంతలమైన రోడ్డుపై ప్రయాణించాలంటే నరకం చూడాల్సిందే అని ప్రజలు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఈ రహదారి బాగు చేయాలని పలుమార్లు నాయకులు అధికారులకు విన్నవిస్తున్న పట్టించుకునే నాధుడు లేదని ప్రయాణికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు బాగు కోసం నిధులు మంజూరైన కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో నిధులు ల్యాప్స్ అయ్యాయి. అందోల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అల్లాదుర్గం అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉందని, తన నియోజకవర్గ ంలోని మండలాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవ చూపించి మండలాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు




**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 3** మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమ ృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల న ృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు ,సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు

# హ్యూమన్ రైట్స్ ప్రధాన కార్యదర్శిగా ఎండి మైనోద్దిన్ ఖురేషి

నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్



**నారాయణ్ ఖేడ్ ఆగస్టు 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా ఖేడ్ ప్రాంతీయ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ చైర్మన్ మహతాబ్ రాయ్, ఇండియా ఇన్చార్జి బి.సర్వేందర్, రాష్ట్ర చైర్మన్ రహీం ఆదేశానుసారంగా ఆదివారం రోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా అధ్యక్షుడు క ృష? ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండి.మైనోద్దీన్ ఖురేషిని నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గతంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి సమస్యలు పరిష్కరించుటకు తన వంతు క ృషి చేస్తున్నందున సమాజ సేవకు మరింత క ృషి చేసేందుకు, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కొరకు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండి.మైనోద్దీన్ ఖురేషిని నియమించడం జరిగిందని అబ్దుల్ రహీమ్ తెలిపారు. ఈ సందర్బంగాఎండి.మైనోద్దీన్ ఖురేషి మాట్లాడుతూ...తనపై నమ్మకముతో ఎంపిక చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మైనోద్దీన్ ఖురేషి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైండ్ల క ృష?, డివిజన్ జిల్లా చైర్మన్ రాజ్ కుమార్, న్యాల్కల్ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలిచ్చిన స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న**

**పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్**




**కొండాపూర్ ప్రజా జ్యోతి** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు తీవ్రంగా చేస్తామని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పర్యటించారు.. ఈ కార్యక్రమానికి అతిమేల మానిక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గంగారం గ్రామంలో సర్వేనెంబర్ 1, 5, 243లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలిచ్చారని అన్నారు.కానీ ఇండ్లు పోవడానికి పర్మిషన్ అడుగుతే ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. లేవుట్ వేసి పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టినారు. అధికారుల వైఖరితో పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు పట్టాలు ఇచ్చిన వారందరికీ వెంటనే ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని అన్నారు. గ్రామంలో నిరుపేదలైన వారికి నిలువు నీడలేని వారికి శిథిలవస్తులో ఉన్న ఇండ్లను చూసైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని అన్నారు.వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కూలీలకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ప్రభుత్వం ఎన్ని పథకాలు పెట్టిన పేదల దరిచేరట్లేదని అన్నారు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్న 200 యూనిట్ల లోపు నో వారికి సైతం కరెంటు బిల్లు మాకు కావడం లేదని, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ అందడం లేదని అన్నారు మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని వ ృద్ధులకు వితంతు రూ. 4000 వికలాంగుల 6000 పెన్షన్లు పెంచుతామని చెప్పిన అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రజా పాలన సందరరేగా దరఖాస్తులు పెట్టుకొని వారు చాలామంది ఉన్నారని వారు పెట్టుకునేందుకు ఆప్షన్ ఇవ్వాలని అన్నారు. కరెంటు స్తంభాలు పడిపోయే ప్రమాద పరిస్థితిలో ఉన్నాయని వాటిని వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు.మురికి కాలువలు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని అన్నారు.ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం వెంటనే చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి కే రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్, గ్రామ సిపిఎం నాయకులు అనిల్, సొలోమోన్, క ృష?, యువాన్, అర్జున్, గంగమ్మ, ఆంజనేయులు, ఏసమ్మ, సురేష్, బాలమణి, ప్రశాంత్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు ఎలాంటి భద్రత లేకుండా పని చేయించుకుంటున్న ద ఆమ్లెట్ వెంచర్, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.






**కూలీలకు ఈఎస్ఐ,పిఎఫ్, ఐడి కార్డుల సదుపాయం కల్పించాలి.**

**నిర్లక్ష్యం వహించిన ద ఆమ్లెట్ వెంచర్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి.**

**సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కె. రాజయ్య.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి**మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ ద ఆమ్లెట్ వెంచర్లో గల పేద కూలీలు కూలి చేస్తేనే పొట్ట గడిచేటటువంటి కూలీలను వెంచర్ పనులకు తీసుకొని వెంచర్లో పనిచేయించుకొని కూలీలకు ప్రమాదవశాత్తు ఏదైనా జరగరానిది సంభవించినట్లయితే వారికి ఎలాంటి సౌకర్యాలు అనగా ఈ ఎస్ ఐ, పి ఎఫ్ లేకుండా కూలీలతో పనులు చేయించుకుంటున్నారు. నెలలైనా కనీసం నేటి వరకు కూలీల ఐడెంటి కార్డు ఇవ్వని పరిస్థితి నెలకొంది. కూలీలపై వెంచర్ యజమాన్యం చెలాయించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కూలీలు పని చేయాల్సి ఉండగా ఆధారంగా 30 నిమిషాల నుండి గంట వరకు పని చేయించుకుంటున్నారు. వారితో పని చేయించుకొని ఒక్కో సమయపాలన లేకుండా కూలీలను వెంచర్ల నుండి పంపుతున్న పరిస్థితి నెలకొంది. వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా పేద కూలీలను చూసి వెట్టిచాకిరి చేయించుకొని పేదకూలీల బతుకులతో చెలగాడాలాడుతున్న ద ఆమ్లెట్ వెంచర్ యజమానులపై కూలీలను పనిచేయిస్తున్న కాంట్రాక్టర్ పై జిల్లా లేబర్ ఆఫీసర్లు తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కె. రాజయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

## ఫిట్మెంట్ ను వెంటనే అమలు చేయాలి

**పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి**

**రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి**



**మెదక్ హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి )ఉద్యోగ, ఉపాధ్యాయుల** ఉద్యోగ విరమణ పొందిన. వారి పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన హవేలీ ఘనపూర్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సిన పిఆర్సి ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచినా నివేదిక వెలువరించకపోవడం అన్యాయమని, వెంటనే పిఆర్సి నివేదికను బహిర్గత పరిచి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల తో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న రిటైర్మెంట్ అయినా ఉపాధ్యాయుల, ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్, టిజిజి ఎల్ ఐ ఫైనల్ పేమెంట్స్ మరియు సరెండర్ లీవ్స్ తదితర పెండింగ్ బిల్లుల అన్నింటినీ వెంటనే విడుదల చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనాలు వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు పరచి ఓ పీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి నెలకు 7 వేల కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లుల గురించి విడుదల చేస్తాఅని ఇచ్చిన హామీ ప్రకారం వాటిని వెంటనే విడుదల చేసే విధంగా ఆర్థిక శాఖకు ఉత్తర్వులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల అధ్యక్ష, ప్రధాన, కార్యదర్శులు రెడ్డి గారి సుభాష్ రెడ్డి నరేందర్ రెడ్డి. రాష్ట్ర బాధ్యులు త్యా ర్ల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రెండు బైకులు డీ ముగ్గురికి తీవ్ర గాయాలు

**దిశ, చిన్నశంకరంపేట**



రెండు బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలైన ఘటన చిన్నశంకరంపేట మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన శంకరయ్య తన టీవీఎస్ ఎక్సెల్ చేగుంటకు వెళుతుండగా, జంగరాయి గ్రామానికి చెందిన ఇద్దరు బైక్ పై వస్తూ, గవలపల్లి-చేగుంట రహదారిపై ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను 108లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కాలుష్యం వ్యర్థాలతో బాధపడుతున్న ప్రజలు







పి సి బి అధికారుల నిర్లక్ష్యం

ఫోన్ చేసిన లిఫ్ట్ చేయని పిసిబి అధికారుల వైనం

ఒక్కో పరిశ్రమ నుంచి నెలకు వేల రూపాయల మామూలు తీసుకుంటున్న. వీరిపై ఐటి అధికారులు ఏసీబీ అధికారుల దాడులు ఉండావా?

**మనోహరాబాద్, ఆగస్టు, 03 ( ప్రజా జ్యోతి ) మెదక్** జిల్లా మనోహరాబాద్ మండలంలోని కల్లాకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, కొండాపూర్, పారిశ్రామిక ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా కాలుష్యం వెదజల్లడంతో పలు గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ధన శబ్దం పగలు దుర్వాసనలతో పలు పరిశ్రమలు విడజల్లుతున్న రసాయనాలు పొగ రూపంలో పరిశ్రమలు ఇస్తా రాజ్యాంగ పొగ రసాయన రూపంలో పలు పరిశ్రమలు వదులుతున్న వాయు రసాయనలతో పలువురు ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తీవ్ర ఇబ్బందుల గురవుతున్నామని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేసి మేము అధికారులం కాదని ఇతవు పలుకుతున్నారు. ఈ విషయాన్ని గమనిస్తే ఒక్కో పరిశ్రమ నుంచి నెలకు వేల రూపాయల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు సంపాదించుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. మీడియాకు ఎలాంటి సమాచారం లేకుండా తనికెళ్ల పేరుతో ఎప్పుడు పరిశ్రమలకి వస్తున్నారో లేదో అని అంశం పలు రమ్య చర్చనీ అంశం జరుగుతుంది. వీడియోకు సమాచారం లేకపోవడంతో విషయం గమనిస్తే పారిశ్రామికవేత్తలు పలు హోటళ్లల్లో అధికారులను పిలుచుకొని సెటిల్మెంట్ చేసుకున్నట్లు మీడియాకున్న సమాచారం. కార్మికులు కష్టపడి పని చేస్తే పరిశ్రమ యజమాన్యాల వద్ద యతేచ్చాగా పీసీపీ అధికారులతో పాటు పోలీస్ రెవెన్యూ 18 శాఖల అధికారులు పరిశ్రమ యాజమాన్యాలతో అందిన కాడికి దోచుకొని సామాన్య ప్రజల నడ్డి విడుస్తున్నారని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో పరిశ్రమల చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులపై మండిపడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు కళ్ళు కనబడడం లేదా లేక చెవిటి వాడిగా ప్రవర్తిస్తున్నారా అన్న అంశంపై పాఠశాలలు వినిపిస్తున్నాయి. జిల్లా పాలనాధికారి సిద్ధ శుద్ధి ఉంటే మొదటగా అధికారులపై చర్యలు తీసుకోవాలని పరిశ్రమల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వర్గల్ మండల్ లో మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదగా రేషన్ కార్డ్ పంపిణీ

కాంగ్రెస్ అధికారంలో వచ్చేనాటికి రాష్ట్రం రూ 8 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివార సిద్దిపేట జిల్లా, గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వర్గల్, గజ్వేల్, ములుగు, జగదేవపూర్, మర్కుక్ మండలాల పరిధిలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 10 ఏండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలు రేషన్ కార్డు కోసం ఎదురుచూసినప్పటికీ ఫలితం లేకపోయిందని, అయితే ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదకు సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డు మంజూరి చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే సిద్దిపేట జిల్లాలో 3967 రేషన్ కార్డులు ఇస్తూ దగా, 11 వేలకు పైగా అర్హులైన వారికి ఆడింగ్ చేసినట్లు చెప్పారు. దీంతో ఒక లక్ష 85 వేల కిలోల సన్న రేషన్ బియ్యం లబ్ధిదారులకు చేరిందని అన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయగా, ఇప్పటికే 8 వేల ఇండ్ల పనులు ప్రారంభమై రూ లక్ష చొప్పున బిల్లులు పొందుతున్నట్లు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే క్రమంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీలో భాగంగా పదివేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే క్రమంలో రూ 36 కోట్లతో మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. జిల్లాలో రెండు లక్షలకు పైగా గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా, నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద 41 వేల మందికి రూ 22 కోట్ల సబ్సిడీతో రూ 500కే వంట గ్యాస్ సిలిండర్ అందించినట్లు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ఏకకాలంలో రూ రెండు లక్షల పంట రుణమాఫీ వర్తింపజేయడంతోపాటు జిల్లాలో 32 లక్షల మంది



రైతులకు రూ 3055 కోట్లు రైతు భరోసా కింద ఖాతాలలో జమ చేసినట్లు గుర్తు చేశారు. మహిళలకు 4 కోట్ల ఉచిత బస్సు టికెట్లు అందజేయగా, సన్న బియ్యం పంపిణీకి 12 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ రూ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథక వర్తింపజేస్తుండగా, సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసిలు కూడా అందజేస్తూ పేదల ఆరోగ్య రక్షణ కల్పిస్తున్నట్లు అన్నారు. అయితే జిల్లాలో ఇప్పటి వరకు రూ 900 మహిళ సాధికారతకు కృషి చేస్తూ రూ 4 కోట్ల వడ్డీ లేని రుణాన్ని ద్వాక్రా సంఘాల మహిళలకు విడుదల చేసినట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర పనులకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూ కుంట నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, ఆర్డీవో చంద్రకళ, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు ప్రభాకర్ గుప్త, సర్దార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కాళీమాతకు బోనాలు

-ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

-జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి

-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**-వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 03** ఆదివారం శ్రావణ మాస కాళీ మాతా బోనాల పండుగ సందర్భంగా వెల్దుర్తి మండలం జలాల్పూర్ గ్రామంలో వెలిసిన కాళీమాత అమ్మవారి బోనాల పండుగకు ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగమని, ఆ గ్రామ ప్రజలు, గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా బోనాలు చేసుకొని ఆలయానికి చేరుకున్నారన్నారు. కాళీమాత తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలకు ఆయుర్ ఆరోగ్యాలకు గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలన్నారు. ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. గత సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయని, ప్రజలంతా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సత్యనారాయణ, గ్రామ తాజా మాజీ సర్పంచ్ రంగీ లతకృష్ణ?, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీసర్పంచ్ మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సత్తిరెడ్డి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**రాయపోల్ ఆగస్టు 3 ప్రజా జ్యోతి** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గల్వ సత్తి రెడ్డి కుటుంబాన్ని వారి స్నేహితులు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులలో ఒకరైన గల్వ సత్తిరెడ్డి లారీ ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవం రోజు స్నేహితులందరూ శుభాకాంక్షలు తెలియజేస్తున్న తరుణంలో మా స్నేహితుడు సత్తిరెడ్డి మా నుండి దూరమై విషాదాన్ని మిగిల్చాడు. సత్తిరెడ్డి మృతితో కుటుంబానికి, స్నేహితులకు తీరని లోటు కలిగించాడు. పూర్వ విద్యార్థులందరూ వాట్సాప్ గ్రూపు సమాచారం ద్వారా వారికి తోచిన సహాయం చేస్తూ మా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని రూ.51 వేలు ఆర్థిక సహాయం అందజేయడం స్నేహితులందరం మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. సత్తిరెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ స్నేహితులు దరువు అంజన్న, బాగాన్నగారి జయేందర్ రెడ్డి,గుమ్మల్ల అశోక్ రెడ్డి, హరీశ్ రెడ్డి, సోమేశ్వర్ పంతులు, కమ్మరి యాదగిరి, సత్తుగారి మహేందర్ రెడ్డి, లోట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ

**మర్కూక్ ఆగస్టు 03(ప్రజాజ్యోతి )సిద్దిపేట** జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండలంలోని లబ్ధిదారులకు 92 కొత్త రేషన్ కార్డుల మంజూరు చేసి, పాత రేషన్ కార్డులలో 1018 మంది లబ్ధిదారుల పేర్లను చేర్చి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నాణ్యమైన ఉచిత విద్య, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు కడుపునిండా త ృప్తిగా తినాలనే సదుద్దేశంతో 12 వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అనేక పథకాలు వర్తిస్తాయని, లబ్ధిదారులు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని ఎన్నో అభివ ృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశామని కొనియాడారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరగలేదు కానీ ఖర్చు మాత్రం పెరిగిందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల సమస్యలను తీర్చాలనే సదుద్దేశంతో ఇతర ఖర్చులను




తగ్గించుకొని మరి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, ఆర్డీవో చంద్రకళ, మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, మర్కుక్ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ సినియర్ నాయకులు నర్సింలు, క్రాంతి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి గోపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం

**హుస్నాబాద్, ఆగస్ట్ 03 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో ఆదివారం 1987–88 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా ఆనందంగా ఆహ్లాదంగా జరుపుకున్నారు. స్నేహితులందరు కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. గత 15 సంవత్సరం నుండి మా బడి స్నేహితులం అందరం కలిసి వివిధ ప్రాంతాలలో ప్రతి సంవత్సరము స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని ఎన్నడు విడిపోదన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి మహేందర్, ఏఎంసి మాజీ డైరెక్టర్లు అయిత శ్రీధర్, వడ్డేపల్లి వెంకటరమణ, సీనియర్



జర్నలిస్టులు రామక ృష?, బూట్ల శ్రీనివాస్, మిత్రులు ఆదర్శ మాజీ రైతులు గుర్రాల సంజీవరెడ్డి, రిక్కల రాజిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త బండారి రామనారాయణ, జెట్టి వెంకట్ స్వామి, చొక్కాచారి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మకు భక్తుల సందడి

**జగదేవపూర్: ఆగష్టు 03(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం తిగుల్ నర్సాపూర్ గ్రామ సమీపంలో గల శ్రీ కొండపోచమ్మ ఆలయం వద్ద ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకొని మధ్యాహ్నం కొండపోచమ్మకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ చైర్మన్ అనుగీత హరిప్రసాద్ అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఈఓ రవి, సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య, హరి, సుధాకర్, చిన్నా, లక్ష్మణ్, చందు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



**జగదేవపూర్: ఆగష్టు 03(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన బునారి నరేందర్ ఉరి వేసుకుని హాత్మహత్య చేసుకున్నాడు అతనికి ఒక్క పాప ఇద్దరు బాబులు ఉన్నారు సూర్యాపేట జిల్లా పెన్ ఫహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన గార్లపాటి శివారెడ్డి గారు తిగుల్ గ్రామానికి వచ్చి స్థానిక పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్యతో కలిసి ఆదివారం వారీ కుటుంబ సభ్యులను పపరామర్శించి ఆడబిడ్డ పేరున 20. 000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్య యూత్ నాయకులు మహేందర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి మనోజ్ నిఖిల్ రెడ్డి లోకేష్ పలువురు పాల్గొన్నారు.

## వర్గల్ లో...

**మంత్రి వివేక్ ను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని ఆదివారం శాకారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, డిసిసి అధ్యక్షులు తూ కుంట నర్సారెడ్డిలను గజమాలతో స్వాగతం పలికారు. కాగా మొదటగా గౌరారం రాజీవ్ రహదారి నుండి భారీ కాన్వాయ్ శాకారం వరకు వెంటరాగా, అనంతరం లబ్ధిదారులకు మంత్రి వివేక్ వెంకటస్వామి రేషన్ కార్డుల మంజూరి పత్రాలు పంపిణీ చేశారు.

## ఉషోదయ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక, ఆగస్ట్ 3 :** కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన ఉషోదయ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వడ్లకొండ సోమేష్ , ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ షాదుల్లా, ప్రధాన కార్యదర్శిగా కోణం శ్రీకాంత్, కోశాధికారిగా షాదుల్ హుస్సేన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందఠరేగా ఉషోదయ యూత్ ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ.. అసోసియేషన్ ను కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామాభివ ృద్ధిలో భాగస్వామ్యం అవుతామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ లో మరిన్ని సంస్కరణలు చేపడతామన్నారు. అనంతరం సభ్యులందరూ కలిసి భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఎన్నికల అధికారులుగా కాసాని మహేందర్ రెడ్డి, పెద్ది నాగరాజు, పొన్నం వెంకటేశం వ్యవహరించారు. కార్యక్రమంలో రవి, చక్రవర్తి, నాగరాజు, రఫీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.